వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 13 ఆగష్టు 2024

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి



**కడప, ఆగస్టు 12, ప్రభాతవార్త**

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్నిశాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ రోడ్లో ఆకతాయిల జోరు

### పట్టించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు

**రైల్వేకోడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్ నందు ఆకతాయాల జోరు ఆపేది ఎవరు అని విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు కాలేజీలకు వెళ్లే సమయంలో కొంతమంది ఆకతాయిలు విచ్చలవిడిగా ద్విచక్ర వాహనాలను నడుపుతూ ఆటోలలో చేజింగ్ చేస్తూ పలు రకాల వికృత శాబ్దులకు ఆకతాయిలు పాల్పడుతున్నారని పట్టణంలో భారీగా ఆరోపణలు మెండుగా ఉన్నాయి. దీనిపై కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు బోరున విలపిస్తూ వీరి ఆగడాలను ఎప్పుడు అరికడతారని విన్నవిస్తున్నారు ముఖ్యంగా సాయింకాలం 4,5 మధ్యలో కళాశాలల నుండి వస్తున్న విద్యార్థులు పూర్తిగా వాహనాలను విపరీతమైన స్పీడు పెంచుతూ వాహనాలకు మరియు పాదాచారులకు ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. వీటిపై స్థానిక పోలీసులు చర్యలు తీసుకొనా ప్రమాదాల నుండి విద్యార్థులను కాపాడాలని కోరుకుంటున్నారు.

# ఎవరిదీ పాపం

### చిన్నారిని బలికొన్న నిర్లక్ష్యం



**రాజంపేట అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త**

మరో పది నిమిషాలు ఉంటే స్కూలుకు వెళ్లేది. ఇంతలోపే దరిద్రమైన రోడ్డు, డ్రైవర్ నిర్లక్ష్యం ఆ చిన్నారి ప్రాణాలు తీశాయి. తల్లిదండ్రులకు శోకం మిగిలించి. ఈ పాపం ఎవరిది అంటూ విద్యార్థి సంఘాలు రోడ్డెక్కాయి. డ్రైవర్ నిర్లక్ష్యం, ఫిట్‌నెస్ లేని బస్సే కారణమని విద్యార్థి సంఘాలు అధికారులతో వాగ్వాదానికి దిగాయి. జిల్లా కలెక్టర్ ఈ సంఘటనపై విచారణకు డిఇఓను ఆదేశించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన ఓబులవారిపల్లెలో శ్రీవాణి ప్రైవేట్ స్కూలు బస్సు పాములేరు వంక సమీపంలో బోల్తా పడడంతో సెకండ్ క్లాస్ చదువుతున్న భవిశ్య అక్కడికక్కడే మృతి చెందింది. ఈ రోడ్డు ప్రమాదంలో మరో 15 మంది విద్యార్థులకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులకు బయటకు తీశారు. బస్సు బోల్తా పడడంతో భవ్యశ్రీరెడ్డి దిగే దారి వద్ద ఇరుక్కుపోయి మరణించింది. ప్రమాదానికి ప్రధాన కారణం డ్రైవరు నిర్లక్ష్యమేనని స్థానికులు చెబుతున్నారు. రాష్‌గా డ్రైవింగ్ చేయడంతోపాటు గుంతలు ఉన్న రోడ్డులో గుంతలను తప్పించేందుకు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లే బస్సు అదుపుతప్పిందని తెలుస్తోంది. ఈ సంఘటనపై స్పందించిన పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నరసింహులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ వాణి స్కూలు ఎదుట ధర్నాకు దిగారు. వెంటనే ఓబులవారిపల్లె ఎస్ఐ ఓబులేసు, మండల విద్యాశాఖాధికారులు స్కూలు వద్దకు చేరుకున్నారు. ధర్నా విరమించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన భవిశ్య కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని విద్యార్థిసంఘాల నాయకులు డిమాండు చేశారు. స్కూలు వ్యాను ఫిట్‌నెస్ కూడా సరిగా లేదని వారు ఆరోపించారు. భవిశ్య మృతిపై న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన విరమించారు.

## సంబేపల్లి హైస్కూల్లో ఘనంగా హర్‌ఘర్ తిరంగ

- ప్రధాని పిలుపు మేరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి
- ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకంతో సెల్ఫీ తీసుకోవాలి
- అణువణువునా దేశభక్తిని పెంపొందించుకోవాలి
- ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి పిలుపు



**రాయచోటి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

ఆజాద్ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా విద్యార్థులతోపాటు ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గౌరవ జిల్లా కలెక్టర్, డిఇఓల ఆదేశాల మేరకు హర్‌ఘర్ తిరంగ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేది వరకు భారతదేశ స్వాతంత్ర్యానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ తన ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రధానమంత్రి సూచించారన్నారు. జాతీయజెండా ఎగురవేయడాన్ని ప్రోత్సహించేందుకు హర్‌ఘర్‌తిరంగ కాలర్ ట్యూన్‌ను అందరి ఫోన్‌లలో వినిపించాలన్నారు. అంతేకాక విద్యార్థులు, ప్రజలు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను హర్‌ఘర్ తిరంగ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. అయితే జాతీయ జెండాను ఎగుర వేయడంలో వినియోగించడంలో జెండా గౌరవానికి భంగం కలగకుండా ఫ్లాగ్‌కోడ్ గురించి తెలుసుకుని ప్రతి ఒక్కరూ ఆ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రధానమంత్రి మోడి ప్రారంభించిన హర్‌ఘర్ తిరంగ ప్రచారం రెండేళ్లకే జాతీయ ఉద్యమంగా మారడం సంతోషంగా ఉందన్నారు. దేశభక్తితోపాటు భారత జాతీయ జెండా గురించి విద్యార్థులకు అవగాహనను పెంపొందించడానికి పాఠశాల స్థాయిలో వ్యాస రచన, వకృత్వ మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించడమైందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**రాయచోటి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత ఇస్తోందని అంర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరుతో పాటు జేసీ ఆదర్శ రాజేంద్రన్, డీఆర్వో సత్యనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డీపీవో ధనలక్ష్మీలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

## స్కూల్ వ్యాన్ డ్రైవర్లను పరిశీలించండి

**రైల్వేకోడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ప్రైవేటు స్కూల్స్ వ్యాన్లను నడుపుతున్న డ్రైవర్లను సిబ్బందిని క్షణ్ణంగా పరిశీలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గత కొంతకాలంగా డ్రైవర్లు మద్యం మత్తులోనే విధులు నిర్వహిస్తున్నారని, వీరిని పట్టించుకునే నాధుడే లేరని బహిరంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలో 40 కి పైగా ప్రైవేటు స్కూల్ వ్యాన్సు ఉన్నాయని అయితే మధ్యాహ్న సమయంలో వ్యాన్ నడిపే డ్రైవర్లు పూర్తిస్థాయిలో మద్యం తీసుకొని వాహనాలను నడుపుతూ విధులు నిర్వహిస్తున్నారని ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలంలో సోమవారం జరిగిన స్కూల్ వ్యాన్ ప్రమాదంలో ఒక బాలిక అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగిందో సంబంధిత పోలీసులు విచారణలో తేల్చాల్సి ఉంది. ఏదేమైనప్పటికీ విధులలో తోలుతున్న డ్రైవర్లు మామూలుగా ఉన్నారా లేక మద్యం మత్తులో ఉన్నారా అన్న సమాచారం ఇటు పోలీసులకు అటు స్కూలు యాజమాన్యానికి తెలియాల్సింది ఎంతో ఉంది. ఇప్పటికైనా సంబంధిత రవాణా శాఖ సంబంధిత అధికారులు వాహనాలను ఎప్పుడైనా అతనికి తనిఖీ చేస్తే, అందులో ఎంతమంది మద్యం తాగి డ్యూటీని నిర్వహిస్తున్నారో తెలిసిపోతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.

## భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు



**రాయచోటి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

జిల్లాలో ఈనెల 16 నుంచి సెప్టెంబరు 30 వరకు భూ సమస్యపై రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ఆయన రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈనెల 15న ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. 16 నుంచి సెప్టెంబరు 30 వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. భూముల సర్వే అనంతరం హద్దులకు ఎటువంటి రాతలు ఉండకూడదన్నారు. నియోజకవర్గాల వారీగా రెవెన్యూ సదస్సులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## శిక్షణా కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు

**పెండ్లిమర్రి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

మండల పరిషత్ సభాభవనంలో సోమవారం సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులకు యాక్షన్ ప్లాన్ సంబంధించి శిక్షణ కార్యక్రమం మండలాధ్యక్షురాలు శ్రీమతి వరలక్ష్మి మరియు జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలమ్మలు నిర్వహించి ప్రసంగించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా సర్పంచులకు, కార్యదర్శులకు గ్రామ పంచాయతీ అభివృద్ధిప్లాన్ 2024-25 తయారు చేయుటకు ఎంతో ప్రాముఖ్యత గల శిక్షణా కార్యక్రమమన్నారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, విస్తరణాధికారి శివరామి గారి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, కార్యదర్శులందరూ హాజరయ్యారు.



### శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో

## అంతర్జాతీయ యువ దినోత్సవం నిర్వహణ



**రాయచోటి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని ఉమ్మడి కడప జిల్లా స్టెప్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యు వజన సర్వీసుల శాఖ మేనేజర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ భారతదేశంలో యువత శాతం అధికమని, కావునా విద్యా వ్యాపార రంగాల్లో యువత రాణించి దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకురావాల్సిన బాధ్యత యువతపై ఉందని అభిప్రాయపడ్డారు. చదువు పూర్తయిన తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ డానికి ప్రభుత్వం యువతకు వివిధ మార్గాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తుందని వీటిని సద్విని యోగం చేసుకొని తమ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడి దేశ తలసరి ఆదాయాన్ని పెంచేందుకు దోహదప ఆలన్నారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం కావాలని దేశం కోసం అంకిత భావంతో అన్యాయంపై పోరా డాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, వివిధ విభాగా ధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**రాయచోటి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

శ్రావణ మాసం పురస్కరించుకొని 2వ సోమవారం రాయచోటి పట్టణంలో శ్రీ వీరభద్ర స్వామి వారి దేవస్థానంలో వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తులకు అన్నదానం మరియు ఆరోగ్య శిబిరానికి భక్తుల నుంచి స్పందన లభించింది. వైద్య బృందం వివిధ వ్యాధులకు సంబంధించి ఉచిత రక్త పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. డా.వెంకటేశ్వరరెడ్డి, చిన్నపిల్లల వైద్యనిపుణులు స్వాతిరెడ్డి, స్త్రీ వ్యాధి నిపుణులు డా.భువనేశ్వరి, జనరల్ ఫిజీషియన్ డా.జానకీరాం, ఆసుపత్రి డ్యూటీ మెడికల్ అధికారి డా.ఫౌజియా భక్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు ఎనిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం మరియు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషదాయకం మరియు అభినందనీయమని పలువురు కొనియాడారు. ఆలయ అర్చకుల చేత ఆసుపత్రి ఎండీ చిన్నపిల్లల వైద్యనిపుణులు డా.టి.స్వాతిరెడ్డి, స్త్రీ వైద్య నిపుణులు డా.భువనేశ్వరిని అశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## క్రీడల్లోనూ రాణించాలి



**కడప కార్పొరేషన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కడప శాసనసభ్యురాలు ఆర్.మాధవిరెడ్డి అన్నారు. సోమవారం కడప అన్నమయ్య సర్కిల్ మున్సిపల్ హైస్కూలు విద్యార్థులకు క్రీడా పోటీల్లో బహుమతుల ప్రదానం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్తులతో మూర్చటించారు. సమస్యలు ఏమన్నా ఉన్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వికాస్ హరికృష్ణ, మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ నాయకులు గిరి, ఎద్దులరవి, గాజులపల్లిరాఘవ, రఘురాం, అప్ప, తిరుమలేష్, ద్వారకనాథ్‌రెడ్డి, శివారెడ్డి, మున్సిపల్ హైస్కూలు ప్రిన్సిపల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులకు పరిష్కారం

**కడప కార్పొరేషన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**




ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కడప నగరపాలక సంస్థలో వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖాధిపతులు, నగరపాలక సిబ్బందితో కలిసి అడిషనల్ కమిషనర్ కె.రాకేష్‌చంద్ర, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్, సిటీ ప్లానర్ సూరజ్‌కుమార్, ఎస్ఈ రత్నాలరాజులు నిర్వహించారు. వచ్చిన అర్జీలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగరవాసులకు సంబంధించిన 25 అర్జీలను తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటరామిరెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఈఈలు నారాయణస్వామి, ధనలక్ష్మి, డీఈఈలు కరీముల్లాఖాన్, రాజేష్, వేణుగోపాల్, లక్ష్మీనరసింహ, కిరణ్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, అంజలికుమార్, ప్రతాప్‌రెడ్డి, నాగార్జున, శ్రీకాంత్, చంద్రశేఖర్, పవన్‌కుమార్, పవన్‌కుమార్, స్వరూప, దిల్షాద్, నిరూపమా, రెవెన్యూ ఆఫీసర్‌లు విజయభాస్కర్‌గౌడ్, కన్నయ్య, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్, సూపరింటెండెంట్‌లు గుర్రప్ప, రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్లు రవిబాబు, అబ్దుల్ గఫార్, అమానుల్లా, పారిశుద్ధ్య అధికారులు పాల్గొన్నారు.

## భారీ జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

### స్వాతంత్య దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### 14న అర్థరాత్రి సంబరాలకు సిద్ధం అవుతున్న పట్టణం



**మదనపల్లె, ఆగస్టు 12 ప్రభాతవార్త :**

ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా సోమవారం పట్టణంలో వివిధ కళాశాలలకు చెందిన సుమారు పదివేల మంది విద్యార్థులచే భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొని విద్యార్థులతో పాటు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ జెండా వేషదారణలు ధరించి ర్యాలీ నిర్వహించడం పట్ల పట్టణంలో పలువురిని ఆకట్టుకొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ర్యాలీ విద్యార్థులచే అంబేద్కర్ సర్కిల్, సిటిఎం రోడ్డు, టౌన్‌బ్యాంకు సర్కిల్, అవెన్యూరోడ్డు, బెంగుళూరు బస్టాండు, మల్లికార్జున సర్కిల్‌మీదుగా జడ్పిహైస్కూల్ వరకు నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలు పట్టణంలో మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. నేడు మంగళవారం స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు, విద్యార్థులు,కళాకారులచే ర్యాలీ ఉంటుందన్నారు. 14న మిషన్‌కాంపౌండ్‌లో పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అర్థరాత్రి వరకు సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, విద్యాసంస్థల అధినేతలు, ఉద్యోగులు స్వాతంత్ర్య దినోత్సవం ముందస్తు సంబరాలకు సహకరించాలన్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, కమిటి సభ్యులు డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, డాక్టర్ సేతు, శ్రీనివాసులు, రఘునాథ్‌రెడ్డి, పిటిఎం శివప్రసాద్, నాయకులు గాంధీ, జేసిబి మధు, జేసిబి వేణు, రైస్‌మిల్ శశి, విద్యాసంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## ప్రయివేటు బస్సు - ఐచర్ లారీ ఢీ

### ఒకరిపరిస్థితి విషమం

**పీలేరు, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం విఠలం పాదాల గుడి వద్ద చోటు చేసుంది. పోలీసుల కథనం మేరకు ఐచర్ లారీ మదనపల్లె నుంచి తిరుపతికి వేగంగా రావడంతో ప్రయివేటు బస్సు తిరుపతి నుంచి బెంగుళూరుకు వెళుతుండగా మార్గమధ్యంలో విఠలం పాదాల మండపం వద్ద వేగంగావ వచ్చిన ఐచర్ లారీ భారతీ బస్సును ఢీకొనడంతో డ్రైవర్ చాకచక్యంగా పొదల్లోకి వెల్లడంతో ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఐచర్ డ్రైవర్ సర్వర్‌ఖాన్ తీవ్రగాయాలపాలై 108 లో మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. ఈమేరకు వాల్మీకిపురం సీఐ పులి శేఖర్, ఎస్సై నాగేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అవాస్ యోజన పథకం కింద ఎంపికైన దంపతులకు డిల్లీకి ఆహ్వానం

**లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 12,ప్రభాతవార్త:**
పిఎం ఆవాస్ యోజన పథకం కింద ఎంపికైన వీరబల్లి వెంకటలక్ష్మి, వీరబల్లి రెడ్డిబాబులు సోమవారం డిల్లీకి బయలేదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఈ ఆదర్శ దంపతులు ఆగష్టు 15వ తేదీన డిల్లీ ఎర్రకోటలో జరగబోవు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొంటారని ఎంపిడిఓ వెంకటరమణారెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లెకు చెందిన ఈ దంపతులు ఆరోగ్య విభాగంలో నీతి అభియోగ సంస్థ అందించిన సేవలు విరివిగా అందుకున్న వారిలో రెడ్డిబాబు దంపతులు ఒక్కరు డిల్లీకి వెల్లేందుకు వీరికి రాను పోను విమానం టికెట్లు,ఢిల్లీలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. బ్లాక్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, సూపర్నెంట్ గురుప్రసాదు అభినందించారు.

## ఉత్తమ పలితాలలోనే ఉజ్వల భవిష్యత్




**లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 12 ,ప్రభాతవార్త:**
కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాదించవచ్చు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని లక్కిరెడ్డిపల్లె కోర్టు సివిల్ జడ్జి షేక్ ఫైజున్నీసా పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర లీగల్ అథరాటి వారి ఆదేశాలు మేరకు సోమవారం స్థానిక కస్తూరిభా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వంటగది,కిచన్ క్లాస్ గదులు అన్ని వసతులను ఆమే పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అందరు బాలికలు కనుక వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యసూత్రాలు పాటించాలని బాలికలకు సూచించారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు కస్తూరిభా బాలికల విద్యాలయంలో ప్రభుత్వం అన్ని వసతులు ఏర్పాట్లు చేసిందని కష్టపడి చదువుకోని మంచి భవిష్యత్ తెచ్చుకోవాలన్నారు. ప్రతి రోజు యోగా, క్రీడలు ఎంతో అవసరమన్నారు. విద్య అనేది గౌరవాన్ని సంపాదించిపెడుతుంది బాగ చదివి మంచి ఉన్నత పదవులు పొందాలన్నారు. పేద విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వాలు కస్తూరిభా విద్యాలయాలు స్థాపించారని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజిటల్ చదువులతో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోని ఉన్నత శిఖరాలను ఆదురోహించాలన్నారు. చిన్న వయస్సులో భాగ చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించుకోవాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి విన్నపాల వెల్లువ

**కడప వైద్యవిభాగం, ఆగష్టు 12, ప్రభాతవార్త:**

ద్వారకా నగర్‌లో ఎమ్మెల్యే నివాసంలో ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, భూ కబ్జాలు మీద ఫిర్యాదులు వెల్లువెత్తాయి. విన్నపాలు ఎమ్మెల్యే మాధవిరెడ్డి స్వీకరించారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి



**పీలేరు, ఆగష్టు 12 ప్రభాతవార్త:**
పీలేరు ఆటో డ్రైవర్లు విధి నిర్వహణలో ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చాలని అర్బన్ సీఐ యుగంధర్ ఆటోడ్రైవర్ల అవగాహన సదస్సులో సూచించారు. సోమవారం స్థానిక స్టేషన్ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ మాట్లాడుతూ పట్టణంలో రైల్వే వంతెనలు, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతూ ఉండడంతో ఇరుకుగా రోడ్డు ఉండటంతో ఆటో డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపకుండా ఆటో స్టాండ్లలో మాత్రమే నిలపాలని పట్టణంలోని పోలీసులకు, ప్రజలకు సహకరించాలని కోరారు. కలికిరి, కల్లూరు, రొంపిచెర్ల నుంచి వచ్చే ఆటోలో ఏదో ఒక ఆటోస్టాండును ఎంచుకుని అక్కడే పార్కింగ్ చేసి ప్రయాణికులను తీసుకెళ్లాలని కోరారు. ప్రతి ఆటో డ్రైవరు వాహనానికి సంబంధించిన రికార్డులు, యూనిఫామ్, పోలీసు నెంబరు, లైసెన్సు కలిగిం ఉండాలన్నారు. ట్రాఫిక్ పోలీసులకు వాహనాల తనికీల్లో సహకరించాలని లేదంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఆటోడ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు తమ దష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ఎవరైనా అనుమానితులు లగేజీలు, వగైరా తెస్తారు. అలాంటి వారి లగేజీ తనిఖీ చేసి కూర్పోబెట్టుకోవాలన్నారు. అనవసరంగా కేసుల్లో ఇరుక్కునే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. పట్టణంలో ఎవరైనా కొత్తవారు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై 1 మల్లికార్జునరెడ్డి, ఏఎస్సై మల్లికార్జున, హోమ్‌గార్డు మునిరామయ్య, వినయ్, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మీరు నేర్పిన విద్యే.. నీరజాక్షా..!

**తంబళ్లపల్లె, ఆగష్టు 12, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలో గత వైకాపా పాలనలో ఏ అధికార కార్యక్రమం జరిగినా వైకాపా నాయకులు ప్రొటోకాల్ పాటించిన దాఖలాలు లేవు. కనీసం క్యాడర్ లేని నాయకులు సైతం స్టేజీపై సీటు కోసం వెంపర్లాడే వారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ క్లాసులు జరిగాయి. ఈ కార్యక్రమానికి కొంత మంది సర్పంచులు, కార్యదర్శులు శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. ఇదే సమయంలో తంబళ్లపల్లె మండలానికి చెందిన తెదేపా, జనసేన నాయకులు సుమారు వంద మంది శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంత సేపు గందరగోళం ఏర్పడి అంతరాయం కలిగింది. ఈ సంర్భంగా డీఎల్‌పీవో నాగరాజు మాట్లాడుతూ సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పంచాయతీలోని మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం రీసోర్సు పర్సన్ రాజశేఖర్ నాయక్ సర్పంచఉల విధి విధానాలు, పంచాయతీ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆదాయం పెంపు, ఖర్చులపై సుధీర్ఘ వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నాయక్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ ఢీకొని ముగ్గురికి గాయాలు

**రామసముద్రం, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
మండలంలోని ఊలపాడు పంచాయితీ నరసాపురం మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కారుఅదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టింది. కారులో ప్రయాణీసున్న కిషోరాచారి, నారాయణచారి, ఎర్రప్పచారి ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు.

## నేడు సామాజిక బహిరంగసభ

**కురబలకోట, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులపై మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద సామాజిక బహిరంగ సభ నిర్వహిస్తామని ఎంపిడిఓ హరిహరనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధిహామీ సిబ్బంది, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## ప్రకృతి వ్యవసాయ బాటలో పయనిస్తున్న నేటితరం రైతులు

**మైదుకూరు రూరల్,ఆగష్టు 12,ప్రభాతవార్త:**

ఈ నాటి భూమి యొక్క పరిస్థితిని చూస్తుంటే చాలా భయమేస్తుంది ఎందు చేతనంటే ఒక్కపటి భూమి పరిస్థితి ఇప్పటి భూమి పరిస్థితి చాలా వేరుగా ఉంది ఝనాభా పెరిగిపోతుంది వ్యవసాయ భూములు అన్ని కూడా ప్రజనీకానికి అనుకూలమైన నివాసయోగ్యమైన ఇండ్ల స్థలాలుగా చేసుకుంటున్నారు. ఉన్న కొంత వ్యవసాయ భూమిలో ఇప్పటి జనాభాకు సరిపడినంత ఆహారాన్ని పండించాలంటే చాలా కష్టమైపోతుంది అందుచేత గత కొన్ని సంవత్సరాలుగా అధిక దిగుబడి నిచ్చే వంగడాలను పరిమితికి మించిన కెమికెల్స్ ని వాడి పండిస్తున్నారు. దీని వలన భూమి యొక్క సహజ స్థితి కోల్పోయింది. తద్వారా ప్రకృతి తన ఉనికిని నిలుపుకోలేకపోతుంది. అంతే కాకుండా వివిధ రకాల వ్యాధులతో ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారు. నేటి ఈ పరిస్థితిని అధికమించాలని ఈనాటి యువ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రసాయనాలు వినియోగాన్ని తగ్గించి భూమి తన సహజ స్థితిని కోల్పోకుండా రక్షణ కల్పిస్తున్నారు.ఈ ప్రకృతి వ్యవసాయ విధానాలను భారత ప్రభుత్వం తనదైన శైలిలో దేశం మొత్తం కూడా అవలంబించేలా వివధ శిక్షణ కార్యక్రమాలను అవగాహన సదస్సులను విశ్వవిద్యాలయాల ద్వారా బోధన పద్దతులుతో బలోపేతం చేస్తున్నది. ఇందులో భగంగా డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం క్రింద ఉండే నాలుగు కృషి విజ్ఞాన కేంద్రాలు తమ శాస్త్రవేత్తల ద్వారా ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు సవివరంగా విశదీకరించడంతోపాటు వారి వారి క్షేత్రాల్లో అమలు అయ్యేటట్లు వివిధ ప్రదర్శన యూనిట్లను ఏర్పాటు చేశారు. గత మూడు సంవత్సరాల నుండి కృషి విజ్ఞాన కేంద్రం, ఒనిపెంట నందు కూడా ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. కెవికె,ఒనిపెంట పరిధిలో ఉండే 25 మండలాల్లోని రైతులు చాలామంది ఉత్సాహవంతంగా ప్రకృతి వ్యవసాయ పద్దతులను తమ పొలాల్లో నిర్వహిస్తున్నారని ఈ సహజ వ్యవసాయ పద్దతులను వివిధ సమూహాలుగా ఏర్పడి వారి యొక్క విధులను నిర్వహిస్తున్నారు. చాలా మంది రైతులు ఈ ప్రకృతి వ్యవసాయం మీద మక్కువతో సొంతంగా ఆవులను కొని వాటి యొక్క మలమూత్రాలను వినియోగించి వివిధ కషాయాలను తయారుచేసుకుని వాటిని వారి యొక్క పొలాల్లో పిచికారి చేస్తున్నారు.తద్వారా రసాయనిక ఎరువులను వాడకం పూర్తిగా తగ్గించుకొని కేవలం జంతు మరియు వృక్ష సంపద వ్యర్థాలతో తయిరుచేసిన దావకాలను మాత్రమే వాడుతూ వారి యొక్క పొలాలను విసతుల్యం కాకుండా ప్రకృతిని కాపాడుతూ మంచి వ్యవసాయ ఫలాలను అందరికీ అందిస్తూ సహజ సిద్ద వైద్యులుగా అందరికీ దగ్గరవుతున్నారు.ఈ ప్రకృతి సిద్ద వ్యవసాయ ఉత్పత్తులతో మార్కెట్లో మంచి గిరాకి తో పాటు ఎక్కువ అవసరం కూడా ఉంది. అందువలన ప్రకృతి వ్యవసాయ బాటను ఆచరిస్తాం, భూమాతను రక్షించుకుందాం మంచి ఆరోగ్యాన్ని పొందుదాం భూమిలో కార్బన్ శాతాన్ని కూడా పెంచుకాందాం అనే నినాదంతో రైతలందరూ పాటించాలని తెలియజేశారు.

## మండల సమాఖ్య అందరికీ ఆదర్శంగా నిలవాలి



**తంబళ్లపల్లె, ఆగష్టు 12, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల సమాఖ్య ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడి అందరికీ ఆదర్శంగా నిలవాలని మండల సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ పిలుపునిచ్చారు. సోమవారం వెలుగు కార్యాలయంలో ఏపీవో గంగాధర్ ఆదేశాల మేరకు మండల సమాఖ్య సభ్యులతో ఆమె సమీక్షా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ భద్రయ్య మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో ఇప్పటికే మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు, పొదుపు రుణాలు, ఉన్నతి రుణాలు, శ్రీనిధి రుణాలు, వీవోల ద్వారా సంపూర్ణంగా రుణాలు అందించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సమైఖ్య బలోపేతమై సంఘాలే ఆర్థిక వనరులుగా మూరడం ఖాయమన్నారు. మహిళా సీసీలు ఆదిలక్ష్మి, అంశీరాబేగంలు మాట్లాడారు. ఈ మండల సమైక్య సమావేశంలో వీవో లీడర్లు సభ్యులు, సంఘ మిత్రలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా సమావేశం

**గాలివీడు, ఆగష్టు 12(ప్రభాతవార్త):**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు సోమవారం సర్పంచులకు మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు ప్రారంభమైనట్లు ఈఓపీఆర్‌డీ శేఖర్‌నాయక్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీరు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు మిగిలిన రోజులు హాజరుకావాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన ఆదాయం, పలు వివరాలను కార్యదర్శులు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీల వివరాలు చెప్పలేని కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ముఖ్యమైన పనులపై శ్రద్ధ వహించాలని కోరారు. పారిశుధ్యం పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలపై చర్యలు తీసుకోండి - ఎమ్మెల్యే



**మదనపల్లె, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
పట్టణంలో వర్షపునీరు నిల్వ ఉండే లోతట్టు ప్రాంతాలపై తక్షణంచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం తెల్లవారుజామున పడిన వర్షానికి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వర్షపునీటితో రోడ్లు జలమయమయ్యాయి. ఉదయాన్నే ఎమ్మెల్యే మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, ఇంజనీరింగ్‌శాఖ అధికారులతో కలసి వర్షపునీరు నిల్వ ఉండే లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపునీటి వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా శ్రీక్రిష్ణ కళ్యాణమండపం ముందున్న కల్వర్టు పనులు తక్షణం చేపట్టి వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అంబేద్కర్ సర్కిల్, కదిరిరోడ్డు, బెంగుళూరు రోడ్డు, నిమ్మనపల్లెరోడ్డు, బెంగుళూరు బస్టాండు తదితర ప్రాంతాల్లో వర్షపునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు తెలిపారు. ఈ ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు.

## అక్రమ భవన నిర్మాణాలకు నోటీసులు జారీ

**మదనపల్లె, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
మున్సిపాలిటి పరిధిలో అనుమతులు లేకుండా జరుగుతున్న భవన బహుళ అంతస్థుల నిర్మాణాలకు నోటీసులు జారీచేసినట్లు టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటి వరకు అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న 80మంది భవన నిర్మాణ యజమానులకు నోటీసులుజారీ చేశామన్నారు. ఇందులో 25మంది భవనాల యజమానులకు సంబంధించి కోర్టులో ఛార్జ్‌షీట్ వేయడం జరిగిందన్నారు. మున్సిపల్ అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తే చట్టపనరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఖాళీ స్థలానికి సైతం ట్యాక్స్ అనుమతులు పొంది, స్థలం కన్వర్షన్, అప్రూవల్ తీసుకొని నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. మున్సిపల్ అనుమతులు ఎంతవరకు ఉంటే అంతవరకే భవనాలు నిర్మించాలన్నారు. ముఖ్యంగా సెల్లార్ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ ప్లానింగ్ సెక్రటరీల ద్వారా నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

## నీటి కుంటలో పడి మహిళ మృతి

**రామసముద్రం, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మహిళ మృతి చెందిన ఘటన సోమవారం మండలంలో ఎలకలపల్లె పంచాయితీ కురప్పల్లెలో చోటు చేసుకొంది. మృతురాలి కుటుంబసభ్యుల వివరాల మేరకు. ఈగ్రామానికిచెందిన నారాయణస్వామి భార్య రత్నమ్మ పొలంవద్దకు వెలుతూ దారి పక్కనే ఉన్న నీటి కుంటలో జారిపడింది. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకొన్న కుటుంబ సభ్యులు రత్నమ్మను వెలికితీశారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## ఆసుపత్రి ఓపి గదుల్లోకి వర్షంనీరు

### కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం



**మదనపల్లె, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన ఓపి గదుల్లోకి భారీగా వర్షపు నీరు చేరాయి. సోమవారం తెల్లవారిఝామునా కురిసన వర్షంకు ఆసుపత్రిలోని పలు గదుల్లోకి నీరుచేరుకోవటం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆసుపత్రిని తనిఖీ చేశారు. గదుల్లో వర్షపునీరు నిల్వ వుండటంతో ఎమ్మెల్యే, డిఈ కరీముల్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణం చేపట్టి కనీసం మూడు నెలలు కూడా పూర్తికాకనే ఇలా లీకేజ్ సమస్యరావటం ఏమిటనీ ప్రశ్నించారు. నాశిరకంగా పనులు చేయటం వల్లే ఇలాంటి సమస్య వచ్చిందన్నారు. విషయంను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్‌ను క్యాన్సల్ చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్యసౌకర్యాలపై రోగల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. చాలమంది రోగులను అనవసరంగా తిరుపతి, బెంగళూరులకు రెఫర్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై వైద్యులు తీరు మారకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ ఎం.ఎస్. రాజు, ప్రిన్సిపాల్ జమున, ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, వైద్యసిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు వున్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన కఠిన చర్యలు తప్పవు




**కురబలకోట, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
ర్యాగింగ్‌కు పాల్పడిన కఠిన దండన తప్పదని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. సోమవారం మిట్స్ కళాశాలలో యాంటి ర్యాగింగ్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల, కళాశాల అనే బేధం లేకుండా ఈ ర్యాగింగ్‌కు గతంలో ఎంతో మంది అమాయక విద్యార్థులు బలయ్యారని తెలిపారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా, అభ్యంతకరంగా ప్రవర్తించడం, ఇబ్బంది పెట్టడం, వేధించడం మత్తు పదార్థాలకు బానిసలుగా చేయడం వంటి వాటికి పాల్పడితే వెంటనే కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ర్యాగింగ్ నిరోదానికి ప్రత్యేక చట్టాలు వచ్చాయని దీనిని పూర్తిగా అరికట్టడానికి యూజిసి, ఏఐజిటిసి వంటి సంస్థలు రెగ్యులైజేషన్ కోసం కఠిన చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. పోలీసులు సైతం బాధితులకు అండగా నిలిచి చట్టప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొంటారని ఆయన విద్యార్థులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తులసీరామ్‌నాయుడు, చంద్రమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎన్నికల విజయోత్సవం

**మదనపల్లె, ఆగష్టు 12 ప్రభాతవార్త :**

పట్టణంలోని మల్లికార్జునసర్కిల్ వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నోస్కూల్‌లో విద్యార్థులకు గతనెలలో ఎన్నికల నిర్వహణ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన ఎన్నికైన విద్యార్థి మంత్రివర్గాన్ని సోమవారం స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధికారికంగా వెల్లడించారు. ఈ వేడుకలకు ఏజిఎం సురేష్, శ్రీధర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు పాఠశాల విలువలు, సాంప్రదాయాలను నిలబెట్టడానికి కృషిచేసేలా నూతన విద్యార్థి నాయకులు మెలగాలని సూచించారు. శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిణతో మెలగాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాడ్జులు, జెండాలతోసత్కరించారు. గెలుపొందిన విద్యార్థి నాయకులను డీన్ నూర్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ఏఓ రమేష్, సిసిఏ ఇన్‌చార్జ్ గోఫినాథ్, ఉపాధ్యాయులు, అభినందించారు.

## మూడురోజులు శిక్షణాశిబిరం

**నిమ్మనపల్లె, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నిమ్మనపల్లె ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ కార్యదర్శులకు మూడు రోజులు శిక్షణా శిబిరాన్ని ఎంపిడిఓ సాలెట్, ఏఓ రమేష్‌ల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.

## నాటుసారి విక్రేత అరెస్టు

**నిమ్మనపల్లె, ఆగష్టు 12 ప్రభాతవార్త :**
మండలంలోని వెంగవారిపల్లె పంచాయితీ సమీపాన ఉన్న చింతచెట్టుకింద నాటుసారా విక్రయిస్తున్న అదేగ్రామానికి చెందిన క్రిష్ణప్పను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇతనితో పాటు 20లీటర్లు నాటుసారా సీజ్ చేశామన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

**చిన్నమండెం, ఆగష్టు 12, ప్రభాతవార్త :**

చిన్నమండెం మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ సభా సభవనంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం.దివ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో వీధి దీపాలు (ఎల్ఇడి), పారిశుధ్యంపై శ్రద్ద చూపాలన్నారు. గ్రామాలలో ఎక్కడైనా విద్యుత్ దీపాలు వెలగకపోయినా, అపరిశుభ్రంగా పారిశుధ్యం ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ పార్వతమ్మ, ఇఓపిఆర్‌డి సి. పవన్‌కుమార్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**ప్రొద్దుటూరు క్రైం, ఆగష్టు 12, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణం వైఎంఆర్ కాలనీలో నివాసముంటూ గుండె పోటుకు గురై మృతి చెందిన రాజుపాలెం పీఎస్ హెడ్ కానిస్టేబుల్ ఆవాసు వెంకట సుబ్బయ్య మృతికి సంతాపంగా డీఎస్పీ మురళీధర్, రూరల్ సీఐ రమణారెడ్డి యూనియన్ నాయకులు నివాళులు అర్పించారు. ఆయన స్వగృహం నుంచి పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

## కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జీ

**రామాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త:**

ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కె.ఫైజున్నిసా సోమవారం రామాపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తరగతి, వంట గదులను పరిశీలించారు. విద్యార్థులను అడిగి ఏమైనా సమస్యలున్నాయని ఆరా తీశారు. బోదన, బోధనేతర సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పుష్పలత, కోర్టు కానిస్టేబుల్ శివప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సహకరించండి - ఎంపీడీవో

**రామాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ ఆయా గ్రామాల కార్యదర్శులు సహకరించాలని ఎంపీడీవో ఎస్.సూర్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో సభాభవనంలో సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా తాగునీటి, మురికి కాలువలు, గుంతలు తదితర వాటిపై దృష్టి సారించి గ్రామ సర్పంచులు, కార్యదర్శి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వీధిలైట్లు అటువంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ, ఉషారాణి, గ్రామ సర్పంచుల సంఘం అధ్యక్షుడు అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, ధనలక్ష్మీ, సరోజమ్మ, మాదరాసు రత్నమ్మ, మున్నీరు బాషా, ఆంజనేయులు, వెంకటరెడ్డి, ఆంజనేయులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేదల భూములను లాక్కొన్న వారిని అరెస్టు చేయాలి

**పెనగలూరు, ఆగష్టు12, ప్రభాతవవార్త :**

అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులను కాల్చేసిన సంఘటనలో దుండగులపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై మండలంలోని సిపిఐ కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ, సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణలు వారి సభ్యులతో కలపి సోమవారం తాహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లెలోని రెవెన్యూ రికార్డులను కాల్చివేసిన దుండగులను అరెస్టు చేసి పేదల వద్ద నుండి లాక్కున్న భూమిని తిరిగి వారి వారికే పంచాలన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం భూ కబ్జాల మీద అలాగే రెవెన్యూ రాకార్డులు కాల్చివేత సంఘటన పైన విచారణ జరిపి ఇలాంటి సంఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే పేద ప్రజలకు అండగా నిలిచి వారి భూములు వారికి ఇప్పించే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల తాహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యవర్గ సభ్యులు రేవూరి శంకరయ్య, ఓబులేసు శివ తదితరులు ఉన్నారు.

## సచివాలయ సెక్రటరీల సమస్యలు పరిష్కరించాలి

**జమ్మలమడుగు, ఆగష్టు 12, ప్రభాతవార్త:**

కడప జిల్లాలోని అర్బన్ లోకల్ బాడీస్ నందు పనిచేస్తున్న వార్డు పరిపాలనా కార్యదర్శులు, సంఘ సభ్యులు కడప పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డిని కలిసి వారి సమస్యలను తెలిపారు. ఈ మేరకు సచివాలయం కార్యదర్శులను మాతృత్వ శాఖ అయిన మున్సిపల్ శాఖలో విలీనం చేసి జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించేందుకు వినతిపత్రం సమర్పించారు. గతంలోని 2 సంవత్సరాల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, 9 నెలల కాలానికి అరియర్స్ బకాయిలు చెల్లించాలని విన్నవించారు. అనంతరం భూపేష్‌రెడ్డి వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఇందఉలో జిల్లా కమిటీ సభ్యులు రాఘవేంద్ర, రఫీ, ఇర్ఫాన్, ప్రవీణ్, యాకోబు పాల్గొన్నారు.

## కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

**జమ్మలమడుగు, ఆగష్టు 12, ప్రభాతవార్త:**

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను నిర్మించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి వలసలను కరువును నివారించాలని నూతన ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎ.శ్రీనివాస్‌కు, ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం కరవు వలసలు, రైతుల ఆత్మహత్యలకు నిలయం. ఇలాంటి రాయలసీమ ప్రాంతొలోని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించి పరిశ్రమను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్రబాబు, పీఆర్ఎస్‌వైఎఫ్ జమ్మలమడుగు పట్టణ నాయకులు దినేష్, హరీష్, ప్రభాకర్, శ్రీరామ్ నాయక్, సునీల్, హరిచంద్ర, మస్తాన్, మురళీ, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యెరూషలేము చర్చీ ద్వితీయ వార్షికోత్సవం

**కడప వైద్యవిభాగం, ఆగష్టు 12, ప్రభాతవార్త:**

నగరంలోని 5వ డివిజన్ అశోక్‌నగర్‌లో యెరూషలేము ప్రార్థనా మందిరం ద్వితీయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ సభ్యులు పాటల ద్వారా, వాక్యం ద్వారా దేవున్ని స్తుతించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ ఇమ్మానియేల్ ప్రసంగిస్తూ చర్చీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవుని వాక్య ఉపదేశం చేశారు. సంఘ పెద్ద బండి జకరయ్య మాట్లాడారు. ఈ వార్షికోతవ వేడుకల్లో కడప హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ జాన్‌పాల్, స్థానిక సంఘ కాపరి మోషే, సంఘ పెద్దలు బండి ప్రసాద్, జయశేఖర్, ఉమా, బండి సుమంత్, పలువురు పాస్టర్లు, సంఘ సభ్యులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 14న కలికిరిలో కేవీకేల స్వర్ణోత్సవ వేడుకలు

**కలికిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
దేశంలో మొట్ట మొదటి కృషి విజ్ఞాన కేంద్రాన్ని అఖిల భారత వ్యవసాయ పరిశోధనా మండలి పాండిచ్చేరిలో 1974లో ప్రారంభించింది. తదుపరి కేవీకేలను విస్తరించింది. ప్రస్తుతం దేశంలో 731 కేవీకేలు, ఐసీఏఆర్ ఆధ్వర్యంలో రైతాంగానికి సేవలు అందిస్తున్నాయి. కేవీకేలు ఆవిర్భవించి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అఖిల భారత వ్యవసాయ పరిశోధనా మండలి టార్చ్ రిలే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ టార్చ్ రిలే కేవీకే శాస్త్రవేత్తల బృందం వ్యవసాయ రంగంలో అందించిన సేవలకు ప్రతీకగా 11 అటారీ జోన్లను కలుపుకుంటూ ఢిల్లీకి చేరనుందని కేవీకే సమన్వయకర్త డా.కె.మంజుల తెలిపారు. ఆగస్టు 13వ తేదీ టార్చ్-రిలే కేవీకే పెరియవరం నుంచి కేవీకే, కలికిరి చేరనుంది. ఈ సందర్భంగా కేవీకే కలికిరిలో 14వ తేదీ రైతులకు శిక్షణా కార్యక్రమాలు, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కావునా రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మర్యాదపూర్వక కలయిక

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 12, ప్రభాతవార్త: 5**
కడపలో కొత్తగా వచ్చిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజును ఆయన కార్యాలయంలో ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్‌శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం విజయ్‌శేఖర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇల్లూరి నరేష్, రాయలసీమ అధ్యక్షులు జేస్టాదతి భాస్కర్, కడప నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్, సత్యరాజ్, జమ్మలమడుగు తాలూకా యూత్ అధ్యక్షులు దీపక్, పోతుబోయిన చంద్ర పాల్గొన్నారు.

# రైతుల ఇబ్బందులు తొలగించేందుకు సాగునీటిని విడుదల చేయండి

**– కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి**

**పులివెందుల, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోయాయని, పంటల సాగులో రైతుల ఇబ్బందులు తొలగించేందుకు సాగునీటిని విడుదల చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నీటిపారుదల శాఖ సీఈ మల్లికార్జునరెడ్డికి సూచించారు. సోమవారం ఆయన సీఈ మల్లికార్జునరెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. నియోజకవర్గంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని తెలిపారు. పంట పొలాల్లోని బోర్లలో కూడా నీరు అడుగంటాయన్నారు. నీటి కోసం వెయ్యి అడుగుల మేర బోర్లు వేసినా నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరులో 3.5టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. వెంటనే ఆ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిత్రావతి నుండి నీరు విడుదల చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని అరటి, చీనీ, ఇతర పంటలు పండించే రైతన్నలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కావున చిత్రావతి నుండి వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి



**తొండూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
రెవెన్యూ శాఖలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తహసీల్దారు బి.రామచంద్రుడు అన్నారు. సోమవారం తొండూరులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అందరి సహకారంతో సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**వేంపల్లె, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ సురేష్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం వేంపల్లె పోలీసుస్టేషన్ ఆవరణలో రౌడీసీటర్లకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. చిన్న చిన్న విషయాలపై ఘర్షణకు దిగి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సత్ప్రవర్తనతో ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలన్నారు. ఘర్షణలు పాల్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే ఉపేక్షించబోమని తెలిపారు. జిల్లా బహిష్కరణ చేసేందుకు కూడా వెనకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం తగదు



**వేంపల్లె, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో వివిధ ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు, మంచినీటి పథకం కార్మికులు, తదితర శాఖల్లో పనిచేసే చిరుద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం తగదని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటి జనరల్ సెక్రెటరీ జెసి బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బల్లారపు రామాంజనేయులు, మండల అధ్యక్షుడు దస్తగిరి, అంగన్వాడీ వర్కర్ యూనియన్ నాయకురాలు సరస్వతి, తదితరులు సోమవారం వేంపల్లె తహసీల్దారు హరినాథరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజువారి వేతనం మీద ఆధారపడి బతుకున్న నిరుద్యోగులను అధికార పార్టీ నాయకుల మాటలు విని ఉపాధి అవకాశాలను తొలగిస్తే జీవితం కష్టం అవుతుందన్నారు. ఇలాంటి చర్యలను ప్రజలు హర్షించరన్నారు. చిరుద్యోగులను తొలగిస్తామనే విధానాలకు స్వస్తి పలకాలని, లేకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

**– కొండాపురంలో :** చిరుద్యోగుల బలవంతపు రాజీనామాలను ఆపాలని సోమవారం కొండాపురం తహసీల్దారు మాధవకృష్ణారెడ్డికి ఏఐటీయూసీ నాయకులు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు, ర్పభుత్వ పాఠశాలల ఆయాలు, తదితరులపై అధికారులు ఒత్తిడి తెచ్చి బలవంతంగా తొలగిస్తున్నారన్నారు. వాటిని ఆపాలని తహసీల్దారును కోరారు.

# ఈ-పంటపై రైతులకు అవగాహన కల్పించాలి



**కొండాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త :**
గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామాల్లోని రైతులకు ఈ-పంటపై అవగాహన కల్పించాలని మండల తహసీల్దారు మాధవ కృష్ణారెడ్డి, మండల వ్యవసాయాధికారి రామాంజనేయరెడ్డిలు కోరారు. సోమవారం కొండాపురంలోని తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలు, వీఏఏలు, వీహెచ్‌ఏలకు అవగాహన కల్పించారు. రైతు సాగుచేసిన పంటల వివరాలు తప్పనిసరిగా ఈపంటలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో వివరాలు నమోదైతేనే ప్రభుత్వం నుండి వచ్చే పరిహారాలు అందుతాయని వివరించారు.

# సేంద్రీయ ఎరువులు అధిక పూత, దిగుబడులను ఇస్తాయి

**వేంపల్లె, ఆగస్టు 12, ప్రభాతవార్త :**




నవభారత్ ఫర్టిలైజర్స్ వారు రైతులకు అందించే సేంద్రీయ ఎరువులతో అధిక పూత, దిగుబడులను అందిస్తాయని కంపెనీ ప్రతినిధులు కృష్ణమూర్తి, సురేష్‌లు తెలిపారు. సోమవారం వేంపల్లె, నందిపల్లె గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన ఎరువులు పంటలకు భూమిలోని మిత్ర పురుగులు అయిన సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావల్సిన పోషకాలు అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతాయని తెలిపారు. నవభారత్ ఫర్టిలైజర్స్ సంస్థ గత 20ఏళ్లుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తోందన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ, జీవన ఎరువులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పోరుమామిళ్ల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కొండారెడ్డి



**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 12(ప్రభాతవార్త):**
పోరుమామిళ్ల ఎస్ఐగా సోమవారం ఆర్.వి. కొండారెడ్డి బాధ్యతలు చేపట్టాలరు. గతంలో పలు పోలీసుస్టేషన్ లలో పనిచేసి సాధారణ బదిలీలో భాగంగా ప్రస్తుతం పోరుమామిళ్లకు చేరుకున్నారు. జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని ఆయన తెలిపారు.

# చట్టాలపై అవగాహన పెంచుకుంటేనే గ్రామాభివృద్ధి

**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 12(ప్రభాతవార్త):**



పంచాయతీరాజ్ చట్టాలపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన పెంచుకోవాలని తద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఉప మండలాధ్యక్షులు సి.బాష, రాజశేఖర్‌లు పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో వర ప్రసాద్‌రావు ఈవోఅండ్ పీఆర్ఆర్ డి రాజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం రైతు భరోసా కేంద్రంలో నిర్వహించారు. ముందుగా డ్రగ్స్ రహిత భారతదేశం ప్రతిజ్ఞచేశారు. పారిశుధ్యం, తాగునీరు, వీధలైట్లు వంటి మౌలిక సదుపాయాలపై నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈ కార్యక్రమండలో మండల ప్రత్యేక అదికారి డాక్టర్ చంద్రశేఖర్, మేజర్ పంచాయతీ సర్పంచ్‌లు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

**– ముస్తాబవుతున్న పోలీసు పరేడ్ గ్రౌండ్**



**కడప క్రైం, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
ఆగస్టు 15వ తేదీ జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పోలీసు కవాతు రిహార్సల్స్‌ను కడప నగరంలోని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో సోమవారం నిర్వహించారు. పరేడ్ రిహార్సరల్‌లో భాగంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు రిహార్సల్స్‌ను పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు గ్యాలరీలు ఏర్పాటు కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ కృష్ణారావు, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైలరెడ్డి, ఆర్ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోకి చేరిన ఎంపీడీవో



**చిట్వేలి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చిట్వేలి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ బదిలీ పొందిన శివరామిరెడ్డి సోమవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి సచివాలయ సిబ్బంది ఎంపీడీవోని పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీవో చంద్రకళ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు రమణయ్య, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ మొక్కలకు వర్షం నీరు

**ఇంట్లో డైనింగ్ టేబుల్ లేదా కిటికీలో ఉండే ఇండోర్ మొక్కలకు ఈ సీజన్‌లో వర్షపు నీటిని అందేలా చేయొచ్చు. అలాగని భారీ వర్షంలో కాకుండా చిన్న చిన్నకులు పడే చోట వీటిని ఉంచితే అవి చక్కగా పెరుగుతాయి.**



వర్షపునీరు మొక్కలకు పలు ప్రయోజనాలనిస్తుంది. సాధారణంగా పంపు నీటిలో లవణాలు, ఖనిజాలుంటాయి. ఈ నీటిని మొక్కలకు పోయడంవల్ల ఇవన్నీ తొట్టెలలోని మట్టిలో కరిగి ఉంటాయి. ప్రత్యేకంగా కాల్షియం, మెగ్నీసియం ఎక్కువగా చేరిపోతయాఇ. దాంతో మట్టిపై కాల్షియం కార్బొనేట్ పొర ఏర్పడుతుంది. ఫలితంగా మట్టి ఎండిపోయినట్లు అయ్యి నీటిని పీల్చుకోదు. మొక్కకు ఆక్సిజన్ అందనివ్వదు. అయితే వర్షపునీరు సహజంగా మృదువైంది. ఇది తొట్టెలో పేరుకున్న ఖనిజాలను బయటకు పంపడంలో సహచపడి, మొక్క ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఆకులపై ఉండే రంధ్రాలను వర్షపునీరు తెరిచేలా చేస్తుంది. దీంతో కిరణజన్య సంయోగక్రియ కోసం కార్బన్ డయాక్సైడ్, పోషకాలను తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది. దీంతో మొక్క ఎదుగుదల బాగుంటుంది.

**.. ఏం చేయాలి....** సాధారణంగా ఇండోర్ మొక్కల తొట్టెల్లోని మట్టి చెమ్మగా ఉంటుంది. వీటిని గాలి ఎక్కువగా వీచకుండా చిన్నగా పడుతున్న వర్షంలో ఉంచితే దెబ్బ తినవు. వర్షపునీరులో ఎక్కువ ఆక్సిజన్ ఉంటుంది. దీంతో తొట్టెలో నీరు నిండపోయినా మొక్కకు అంతగా ప్రమాదం ఉండదు. అలాగని ఎక్కువ వర్షంలో లేదా ఎక్కువ సేపు మాత్రం ఇండోర్ మొక్కలను ఉంచకూడదు. అలాగేరాత్రి సమయాల్లో బయట వదిలేయకుండా ఇంట్లోకి తేవడం మంచిది. పగటిపూట వర్షం వెలిసిన తర్వాత కూడా మొక్కను బయట ఉంచకూడదు. వర్షం తర్వాత వచ్చే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల మొక్క దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ వర్షాకాలంలో తగినంత వర్షపాతాన్ని గుర్తించి మీ ఇండోర్ మొక్కలనూ మరింత ఆరోగ్యంగా ఎదిగేలా చేయండి.

# చిరుద్యోగులపై బెదిరింపులు తగదు

**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 12(ప్రభాతవార్త):**



అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం వంటి పథకాలలో పనిచేసే చిరుద్యోగులను తొలగిస్తామని బెదిరించడం తగదని ఏఐటీయూ సీ జిల్లా కార్యదర్శి మస్తాన్ పేర్కొన్నారు. కార్మికులపై బెదిరింపులు మానుకోవాలని కోరుతూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారు సంజీవ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ పైన తెలిపన వారితో పాటు స్వచ్ఛభారత్ కార్మికులు, చిరుద్యోగులను మానుకోవాలని అధికారుల ద్వారా తొలగించే విధానాలకు స్వస్తి పలకాలని కోరారు. గతంలో ఆ పార్టీ చేసింది కదా మేము అధికారంలోకి వచ్చాం మేము చేస్తామని సమర్థించుకోవడం సరైనది కాదన్నారు. పార్టీలకు అధికారం శాశ్వతం కాదని, కానీ ప్రజలకు వివిధ సేవలందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం శాశ్వతమన్నారు. అరకొర వేతనంపై ఆధారపడి జీవించే ఇలాంటి కార్మికులు ప్రభుత్వాలు మారినపుడల్లా అభద్రతతో జీవించాల్సి వస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులు చేసే వేధింపులు పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణసంకటంగా మారుతున్నాయన్నారు. ఇలాంటి విదానాలకు స్వస్తి పలకాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంల సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, సహాయ కార్యదర్శి కేశవ, అధ్యక్షులు మహమ్మద్ రఫి, చాంద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

**చిట్వేలి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**




పంచాయతీలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో శివరాంరెడ్డి అన్నారు. సోమవారం సర్పంచులు, కార్యదర్శులు అసిస్టెంట్ ఇంజినీర్లకు ఎంపీడీవో సభాభవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలలో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమాలు విధి విధానాలు తదితర అంశాలను మూడు రోజులు ఈ శిక్షణా కార్యక్రమంలో చర్చించి ప్రత్యేక అవగాహన కల్పిస్తామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శివకుమార్, ఏవో మోహన్, కార్యదర్శులు, సర్పంచులు, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే పోలీసు రిక్రూట్‌మెంటు జరపాలి



**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 12 :**
ఆంధ్రప్రదేశ్‌లో వెంటనే 50 వేల పోలీసు నియామకాలు జరపాలని కోరుతూ గత ఏడు సంవత్సరాల నుంచి, పోలీసు రిగ్రూట్ మెంటు లేని కారణంగా చాలాంమంది ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే రాష్ట్రంలో నేరాట సంఖ్య అధికమైందని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్‌రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు డిపార్ట్‌మెంటు తక్కువగా ఉన్న కారణంగా నిత్యం వారికి ఖాళీ సమయం లేకుండా అనేక ఇబ్బందులకు గురై ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారన్నారు. వెంటనే పోలీసు పోస్టులను భర్తి చేయాలని అపుడే ప్రభుత్వం మంచి పాలన చేసేందుకు వీలవుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఎంత కష్టమొచ్చిందో...

# ఎంసిఏ విద్యార్థి దారుణ బలవన్మరణం



**రాజంపేట అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త**
ఆ విద్యార్థికి ఎంత కష్టం వచ్చిందో ఎవరికి తెలియదు. కళాశాలలో మంచి పేరున్న ఓ విద్యార్థి మృత్యువుకు ఎదురెళ్లాడు. రైలు రూపంలో మృత్యువు వస్తున్నా కదల్లేదు. మెదల్లేదు. బాబు ఏమిటా దారుణం అని చెప్పినా వినలేదు. దారుణ బలవన్మరణానికి పాల్పడిన విషాదం ఇది. ఇలా కలసపాడు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసులు కుమారుడు పవన్‌కల్యాణ్ అన్నమాచార్య పిజి కళాశాలలో ఎంసిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బోయనపల్లిలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. సోమవారం కాలేజికి బయటకు వెళ్లాడు. హస్తవరం రైల్వే స్టేషనన వద్దకు చేరుకున్నాడు. రైలు పట్టాల పక్కనే నిలుచున్నాడు. ఈ విషయాన్ని సమీపంలో ఓ రైల్వే ఉద్యోగి చూస్తున్నాడు. ఈ సమయంలో రైలు వస్తోంది. రైలు వచ్చేముందు రైతు పట్టాలపైకి వెళ్లాడు. రైల్వే ఉద్యోగి బాబు ఏమిటా పని రైలు వస్తుంది పక్కకు వచ్చేయమంటూ కేకలు వేశాడు. రైలు ఢీకొనడంతో శిరస్సు ఎగిరి అవతల పడింది. దేహం రైలు పట్టాలపై పడింది. ఈ దారుణ సంఘటనలు చూసిన రైల్వే ఉద్యోగి జున్నుడయ్యాడు. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. కల్యాణ మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పవన్ కల్యాణ్ మరణవార్త విని కుటుంబం విషాదంలో మునిగింది. చేతికొచ్చిన కొడుకు దారునంగా బలవన్మరణానికి పాల్పడడంతో విలపించారు. విద్యార్థికి కళాశాలలో మంచి పేరుకూడా ఉంది. అయితే ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడో కారణాల తెలియరాలేదు.

# అరుణాచలానికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు

**బద్వేలు అర్బన్, ఆగస్టు 12(ప్రభాతవార్త):20**



ఈ నెల 18వ తేది పౌర్ణమిని పురస్కరించుకుని అరుణాచలంతో పాటు మరికొన్ని పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదటి బస్సు పెంచలకోన, శ్రీకాళహస్తి , కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలానికి వెళ్తుందని ఇందుకోసం ఏర్పాటు చేసిన లగ్జరీ బస్సు టికెట్ ధర రిజర్వేషన్‌తో కలిపి రూ.1730 కాగా మరొక బస్సు కాణిపాకం, గోల్డెన్ టెంటపుల్ , అరుణాచలం చేరుకుంటుందన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ధర రూ.1530 రిజర్వేషన్‌తో కలిపి ఉంటుందని నియోజకవర్గంలోని భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు డిపోమేనేజర్ 9959225779, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ 7382867104,7337492816 నంబర్లను సంప్రదించాలన్నారు.